# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 28-12-2025 | పేజీలు : 9




### దివ్యాంగుల ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు

## కృత్రిమ అవయవాల పంపిణీ

- రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- ఉచిత కృత్రిమ కాళ్ళ పంపిణీ శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి
- ఆలయ ఫౌండేషన్, భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి సహకారంతో కృత్రిమ అవయవాల అందజేత శిబిరం ఏర్పాటు
- సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి సేవాభావాన్ని ప్రశంసించిన మంత్రి

వరంగల్ సిటీ, డిసెంబర్27(ప్రజాజ్యోతి): దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి కృత్రిమ అవయవాల పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ తెలిపారు. ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆధ్వర్యంలో భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి సహకారంతో వరంగల్ జిల్లా పరిధి కొత్తవాడ లోని పద్మశాలి వెలేఫేర్ ట్రస్ట్ ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన ఉచిత కృత్రిమ కాళ్ళ పంపిణీ శిబిరాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మంత్రి ప్రసంగించారు.

మిగతా 4లో...

# వచ్చేది మన ప్రభుత్వమే..

- బూతులు తిట్టుడు తప్ప ..పాలనా చేతకాని పనికిమాలిన ముఖ్యమంత్రి
- రానున్న ఎన్నికలకు ఇప్పటినుంచే సిద్ధం కావాలి
- పంచాయతీ ఎన్నికల్లో అద్భుత విజయం: కార్యకర్తలకు కేటీఆర్ కృతజ్ఞతలు
- గ్రామగ్రామాన పోరాడి గెలిచిన సర్పంచులే పార్టీ బలం - కాంగ్రెస్ ఒత్తిళ్లకు తలవంచొద్దు



మహబూబాబాద్ డిసెంబర్ 27: తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అద్భుతమైన విజయాన్ని సాధించిందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం నూతనంగా ఎన్నికైన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు కవిత , రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్ ,ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే లు శంకర్ నాయక్ ,రెడ్యా నాయక్ హరిప్రియ లు పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచులకు పార్టీ శ్రేణులకు రాబోయే జడ్పిటిసి ఎంపిటిసి ,మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిధి మాట్లాడుతూ అధికార పార్టీ అరాచకాలు, అక్రమాలు, ఒత్తిళ్లను తట్టుకొని గ్రామగ్రామాన పార్టీ కార్యకర్తలు నిలబడి పోరాడి భారీ సంఖ్యలో సర్పంచులుగా గెలిచారని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాకు చెందిన కడియం శ్రీహరి వంటి నాయకులు పార్టీని వీడినా, గ్రామస్థాయిలో ఉన్న కార్యకర్తలు పార్టీ జెండాను కాపాడుతూ విజయం సాధించారని అన్నారు. అలాంటి ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు.బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచులపై కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. అయితే రాజ్యాంగబద్ధంగా గ్రామ పంచాయతీలకు ఉన్న అధికారాలను తెలుసుకొని, ప్రలోభాలకు లొంగకుండా గ్రామాలకు మంచి చేసే అవకాశం సర్పంచులకు ఉందని గుర్తు చేశారు. గ్రామానికి సర్పంచ్ ముఖ్యమని, రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎంత ముఖ్యమో అంతే బాధ్యత సర్పంచ్‌దని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని, కేంద్రం విడుదల చేసే నిధుల్లో మెజారిటీ నేరుగా గ్రామ పంచాయతీలకే వస్తాయని తెలిపారు.తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు తాగునీటి కోసం కిలోమీటర్లు నడిచే పరిస్థితి నుంచి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దిన చరిత్రను గుర్తు చేశారు. దేశంలో జనాభా తక్కువగా ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ అవార్డుల్లో తెలంగాణ ముందుండిందన్నారు.



## డిస్నీల్యాండ్ హైస్కూల్లో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

దామెర, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి): దామెర మండలం ఓగులాపూర్ గ్రామంలోని డిస్నీల్యాండ్ హై స్కూల్లో శనివారం సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందరరేగా నిర్వహించిన ఈ వేడుకలకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మిగతా 9లో...

### కట్ర్యాల మైనార్టీ కాలనీ ప్రజల సమస్యలపై

## క్షేత్రస్థాయి పరిశీలన చేసిన ఎమ్మెల్యే నాగరాజు

### పరిష్కరిస్తానని హామీ



వర్ధన్నపేట డిసెంబర్ 27, ప్రజా జ్యోతి : వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, కట్ర్యాల గ్రామ మైనార్టీ కాలనీలో వరద ముంపు సమస్యతో పాటు నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.శనివారం గ్రామ నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు.

మిగతా 7లో...

## చెన్నారావుపేట సొసైటీ పెట్రోల్ బంకును నష్టాల నుండి కాపాడాలి: సిపిఐ డిమాండ్



**చెన్నారావుపేట డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంకును అప్పుల ఊబి నుండి కాపాడాలని సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... బంకు నిర్వహణలో జరిగిన లోపాలను ఎండగట్టారు.గత పాలకవర్గం మరియు కొందరు ఉద్యోగులు తమ స్వప్రయోజనాలకోసం రాజకీయ నాయకులకు,వాహనదారులకు సుమారు 50 లక్షల రూపాయల వరకు క్రెడిట్ (అప్పు) రూపంలోపెట్రోల్,డీజిల్పోశారనిఆయన ఆరోపించారు.ప్రస్తుతం బంకు పాలకవర్గం రద్దయిన తరుణంలో, ఈ భారీ బకాయిలను వసూలు చేసే బాధ్యత ఎవరిదని ఆయన ప్రశ్నించారు. ఈ అప్పులు వసూలు కాకపోతే పెట్రోల్ బంకు పూర్తిగా నష్టాల్లో కూరుకుపోయి, దాని ఉనికికే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే క్రెడిట్ తీసుకున్న వ్యక్తుల పేర్లను బహిరంగంగా ప్రకటించాలని, సంబంధిత అధికారులు మరియు ఉద్యోగులు వెంటనే రంగంలోకి దిగి ఆ బాకీలను వసూలు చేయాలని అనంతరెడ్డి కోరారు. నిర్లక్ష్యం వహిస్తే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట డిసెంబర్ 27, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బచ్చల సాయిలు సతీమణి బచ్చల లలిత శుక్రవారం గుండెపోటుతో మరణించగా శనివారం వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీవో 252 వ్యతిరేకిస్తూ జర్నలిస్టుల ఆందోళన ఏవో కు వినతిపత్రం



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252 ను వెంటనే సవరించాలని జనగామ జిల్లా టీయూడబ్ల్యూజే హెచ్-143 జర్నలిస్టులు జాల రమేష్, సీనియర్ జర్నలిస్ట్ ఎన్నార్ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని మానుకోవాలని జనగామ కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. అనంతరం ఏ ఓ శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే హెచ్-143 నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 23వేల అక్రెడిటేషన్ కార్డులివ్వగా, కొత్త జీవోతో అవి 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని జర్నలిస్ట్ లు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేదని.. ఇప్పుడు అది రద్దు చేసి, స్టేట్, జిల్లా, మండలస్థాయిలో మాత్రమే కార్డులివ్వాలని నిర్వహించడం దారుణమన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని, జిల్లా, మండలస్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని, కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. ఇది వరకు పట్టణ ప్రాంతాలు, మండలాల్లో 50వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారు. కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పేర్కొనటం సరికాదని అన్నారు. కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దు చేశారు. ఇది వరకు జిల్లా స్థాయిలో కార్డులు ఇచ్చేవారని, ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక హోదా ఉండదని, కేవలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలని, విజిటింగ్ కార్డులు, లెటర్ హెడ్స్ పై' అక్రెడిటేటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' అన్న పదాలు వాడరాదని, ముద్రించరాదని పేర్కొనటం సరికాదని వారన్నారు. ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను చిదిమేస్తుందని, మూలిగే నక్క మీద తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ ఫ్రేం చేశారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈ జీవోను సవరిచాంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనగామ టియుడబ్ల్యూజే హెచ్-143 అధ్యక్షుడు జాల రమేష్, సీనియర్ జర్నలిస్ట్ ఎన్ ఆర్ అనిల్ కుమార్, చౌదర్పల్లి ఉపేందర్, తౌటి గణేష్, జంపాల శ్రీనివాస్, పన్నీరు బానుచందర్, కన్నారపు శివశంకర్, వట్టుపల్లి రేవంత్, చుంచు శ్రీకాంత్, బండి శ్రీనివాస్, మంగ శంకర్, కూచన సుప్రీమ్, సివిఆర్ రవీందర్, సలీం, ఎండి ఇజాజ్, రాజు, గౌతమ్ భాస్కర్, అంబటి బాలరాజు, నీల నరేష్, రంజిత్, సాయి, గణేష్ వేణు మాధవ్, ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లం రమేష్ మృతి పట్ల మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సంతాపం



**చెన్నారావుపేట డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల పరిధిలోని బాపునగర్కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్మల్లం స్వరూప భర్తమల్లంరమేష్గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి బాపునగర్లోని వారి నివాసానికి చేరుకుని, రమేష్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబసభ్యులనుపరామర్శించి,వారికితన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. పార్టీ ఒక మంచి సీనియర్ నాయకులు కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మండల ఎన్నికల కన్వీనర్, మాజీ జడ్పీటీసీ,పాక్స్ ఛైర్మెన్,మండల పార్టీ నాయకులు,క్లస్టర్ బాధ్యులు,సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు సొసైటీ డైరెక్టర్స్,గ్రామ పార్టీ అధ్యక్షులు,గ్రామ పార్టీ నాయకులు,యూత్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతలకు యూరియా కోసం తప్పని తిప్పలు

### యూరియా 'లింక్' దందా రైతుల నిలువు దోపిడీ..
### పట్టించుకోని అధికారులు



**నెక్కొండ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ దుకాణాల్లో యూరియా విక్రయాల పేరుతో అక్రమ 'లింక్' బిజినెస్ యథేచ్ఛగా సాగుతోంది. పంటలకు యూరియా వేయాల్సిన కీలక సమయంలో వ్యాపారులు ఆడుతున్న ఈ దోపిడీ ఆటపై రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, అన్నదాతల అవసరాన్ని వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. రైతులకు తప్పని అదనపు భారం ఒక్క యూరియా బస్తా కావాలంటే, దానితో పాటు వందల రూపాయల విలువైన అనవసరపు మందులను కొనుగోలు చేయాల్సిందేనని వ్యాపారులు భీష్మించుకుంటున్నారు. ఎందుకు పనికిరాని మందులను బలవంతంగా అంటగడుతూ రైతులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నారు. **తప్పని తిప్పలు:** యాసంగి సాగుకు రైతులకు సరిపడ యూరియా అందకపోవడంతో కొరతతో తిప్పలు ఎదుర్కొంటున్నారు. గతంలో కంటే ఈ ఏడాది చలి ఎక్కువగా ఉన్న విషయం ప్రజలందరికీ తెలిసిందే. అలాంటి చలిని సైతం లెక్కచేయకుండా రైతన్నలు యూరియా కావాలని ఆవేదనతో ఉదయం 3 గంటల నుండి లైన్ లో చలిమంటలు కాస్తూ యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. నెక్కొండ మండలంలోని రెడ్లవాడ సొసైటీలో ఈ పరిస్థితి శనివారం నాడు రైతుల ఎదుర్కొన్నారు. ఉదయం 3 గంటల నుంచి 10 గంటల వరకు రైతులు లైన్లో నిల్చున్న యూరియా దొరకకపోవడంతో వెనుతిరిగారు. ఈ క్యూ లైన్ లో మహిళలు సైతం నిల్చొని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.**రైతుల ఆవేదన:**ఈ దోపిడీపై స్థానిక రైతులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. **రైతు రాజు ఆవేదన:** "పంటకు ఈ సమయంలో యూరియా చాలా అవసరం. కానీ దుకాణానికి వెళ్తే యూరియా బస్తాతో పాటు రూ. 1000 విలువ చేసే పనికిరాని పౌడర్లు, ద్రవాలు కలిపి తీసుకోవాలని చెబుతున్నారు. మా దగ్గర పైసలు లేకపోయినా అప్పులు తెచ్చి మరీ ఈ అనవసరపు మందులు కొనాల్సి వస్తోంది. ఇది మా కడుపు కొట్టడమే." **రైతు శ్రీను మాటల్లో:** "అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు. వ్యాపారులు బహిరంగంగానే దోచుకుంటున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. మా కష్టమంతా ఈ వ్యాపారులకే సరిపోతోంది. లింక్ పెడితేనే బస్తా ఇస్తామనడం ఎంతవరకు న్యాయం"**తక్షణ చర్యలకు డిమాండ్:**నిబంధనలు ఉల్లంఘిస్తున్న దుకాణదారులపై వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. దోపిడీకి పాల్పడుతున్న బాధ్యుల లైసెన్సులను రద్దు చేసి, రైతులకు న్యాయం చేయాలని నెక్కొండ రైతాంగం డిమాండ్ చేస్తోంది.



# పలు మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**టేకుమట్ల డిసెంబర్ 27 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండలంలో ని ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలు బూర్నపల్లి గ్రామంలో కొంద తరుణ్,వెంకట్రావ్ పల్లి లో వీరవేన ఓదెలు,అంకాల కొమురయ్య, ఆకులపల్లి లో చెక్క స్వరూప,మృతి చెందినారు.వారి చిత్రపటాలకుపూలమాలవేసినివాళులుఅర్పించిప్రగాఢసానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు.వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,సర్పంచ్ లు పెరుమాండ్ల చంద్రకళ మొగిలి, వీరేశం,దసారపు సదానందం,నేరెళ్ల తిరుపతి,సంపత్, తదితరులు పాలుగొన్నారు.

# గణపురం సర్పంచ్ రాధిక, శ్రీనివాస్ దంపతులకు సన్మానం



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 27:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన సర్పంచ్ ఉప సర్పంచ్ శిక్షణ తరగతుల కార్యక్రమంలో గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, సిరిసిల్ల రాజయ్య,రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ కటంగూరి రామ్ నర్సింహారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# టాస్క్ ద్వారా 12 మంది విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలు

**- టెలిపెరార్మేన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నుండి జారీ**

**- ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ**



రీజినల్ సెంటర్ మేనేజర్ మురళీకృష్ణ, ఎంపికైన 12మంది విద్యార్థులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని టాస్క్ శిక్షణ కేంద్రం ద్వారా తుది దశలో ఎంపికైన 12 మంది విద్యార్థులకు శనివారం ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ తన ఛాంబర్లో టెలిపెరార్మేన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నుండి జారీ చేసిన నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో టాస్క్ ములుగు రీజినల్ సెంటర్లో టెలి పెరార్మేన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సహకారంతో డిసెంబర్ 1న ప్లేస్మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ డ్రైవ్లో మొత్తం 60 మంది విద్యార్థులు పాల్గొనగా, మొదటి దశ స్క్రీనింగ్ అనంతరం 22 మంది విద్యార్థులు రెండవ దశకు ఎంపికై వారికి సంస్థ ద్వారా ఒక వారం పాటు శిక్షణ అందించడం జరిగినదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు

# దుబ్యాల గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన సంగి అంజలి

**ప్రమాణా స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎస్ఆర్**



**టేకుమట్ల డిసెంబర్ 27 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్లమండలంలోని దుబ్యాల గ్రామం లో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు.అనంతరం పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించినారు. నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ సంగి. అంజలి మరియు పాలకవర్గ సభ్యులందరికి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పారదర్శక పాలన అందించాలన్నారు.గ్రామ పంచాయతీల ద్వారా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైనప్రతిఒక్కరికిఅందేలాకృషిచేయాలన్నారు.సర్పంచ్,ఉపసర ్పంచ్,వార్డు సభ్యులు,సమన్వయం తో కలిసి పని చేస్తే గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా రూపుదిద్దుకుంటాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు దొంతుల శ్రీనివాస్,తోట గట్టయ్య,మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సంగీ రవి, సర్పంచులు నాంపల్లి వీరేశం,అంబాల కిరణ్, ఈసంపల్లి హరిక, మారం రచన,కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లతామర నివారణకు సేంద్రియ మందు థ్రిప్స్ క్లియర్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** భూసారం పెంచేందుకు,నేల తల్లిని కాపాడుకునేందుకు రైతులు సేంద్రియ ఎరువులు వాడాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సూచిస్తున్నారు. సేంద్రియ ఎరువులతో పండించిన పంటలకు మార్కెట్ లో అధిక ధరలు ఉండడంతో



రైతులు మంచి లాభాలు పొందవచ్చు.ముఖ్యంగా మిర్చి,పత్తి పంట సాగులో ప్రధాన శత్రువుగా మారిన నల్ల తామర పురుగు నివారణకు సేంద్రియ మందు థ్రిప్స్ క్లియర్ పిచికారితో అడ్డుకట్ట వేయవచ్చని థ్రిప్స్ క్లియర్ సేంద్రియ మందు కనుగొన్న జిపి అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు సైంటిస్ట్ డాక్టర్ గాజుల ప్రభాకర్, సైంటిస్ట్ డా.పాపతోటి నరేంద్ర కుమార్ తెలిపారు.శనివారం మంగపేటమండలంలోనికమలాపురం,తిమ్మంపేట,రాజుపేట,కత్తిగూడె ం గ్రామాలలోని మిరప పంట క్షేత్రాలను సందర్శించారు.ఈ క్రమంలో మిరప పంటలో నల్లతామర పురుగు,ఎర్ర తామర పురుగు నివారణకు థ్రిప్స్ క్లియర్ పిచికారి చేసిన రైతుల అనుభవాలు తెలుసుకున్నారు. థ్రిప్స్ క్లియర్ సేంద్రియ మందు వాడకంతో మిరప పంటలు నల్ల తామర పురుగు,ఎర్ర తామర పురుగు ఉధృతి తగ్గిందని రైతులు డాక్టర్ గాజుల ప్రభాకర్,డా. పాపతోటి నరేంద్ర కుమార్ కు రైతులు తెలిపారు.మిరప పంటలో నల్లతామర పురుగు, ఎర్రతామర పురుగు నివారణకు ఈ మందు మెరుగ్గా పనిచేస్తుందని రైతులు తెలిపారు.

**థ్రిప్స్ క్లియర్ ఆర్గానిక్ మందు పిచికారితో తామర పురుగులు అంతం**

మిరప పంటలో వచ్చిన నల్ల తామర పురుగు,ఎర్ర తామర పురుగు నివారణకు జిపి అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు సైంటిస్ట్ డాక్టర్ గాజుల ప్రభాకర్,సైంటిస్ట్ డాక్టర్ పాపతోటి నరేంద్ర కుమార్ కనుగొన్న థ్రిప్స్ క్లియర్ సేంద్రియ మందు పిచికారితో తామర పురుగులు నివారించబడుతున్నాయని,దీనితో పంట దిగుబడి అధికంగా ఉంది.మిరపతోట ఎటువంటి ముడత లేకుండా ఆరోగ్యకరమైన ఎదుగుదల తో మంచిగా ఉందని కమలాపురం గ్రామానికి చెందిన రైతులు చింతం గోపాలకృష్ణ,చింతం పున్నా రావు,పచ్చా శేషగిరిరావు, తిమ్మంపేట రైతుపోకల శ్రీకాంత్,పూజారి ఆది నారాయణ థ్రిప్స్ క్లియర్ సేంద్రీయ మందు పనితనాన్ని తెలిపారు.**థ్రిప్స్ క్లియర్ ఆవిష్కర్తలు సైంటిస్ట్ గాజుల ప్రభాకర్,సైంటిస్ట్ పాపతోటి నరేంద్ర కుమార్:**భారత దేశంలో మిర్చి,పత్తి, మామిడి,ద్రాక్ష,కూరగాయ పంటకు నల్ల తామర అపార నష్టాన్ని కలిగిస్తోంది.పంటలు పూత దశలో ఉన్నప్పుడు ఇది వ్యాపిస్తోంది. పూత రాలి పోతూ మొక్క నల్లగా మారుతుంది.ఈ ప్రభావం కాత పైన పడుతోంది. చాలాసార్లు పంటలో 50 శాతం పైగానష్టపోవాల్సి వస్తోంది.దీని నివారణకు సరైన మందు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని అగ్రహబ్ ల్లో జీపీ అవెన్స్ అనే అంకుర సంస్థ వారు థ్రిప్ క్లియర్ రూపొందించాము.ఇది తొలి సేంద్రియ నల్లతామర నాశిని.లీటరు నీటికి ఐదు నుంచి ఆరు మిల్లీలీటర్ల థ్రిప్స్ క్లియర్ మందును కలిపి పిచికారి చేస్తే నల్ల తామర పురుగును,ఎర్ర తామర పురుగును నివారించవచ్చు. దీనితో పంట చేను కూడా మంచి ఎదుగుదలతో ఉంటుంది.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ ఉప సర్పంచులకు సన్మానం

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ సర్పంచ్ హసీనాబాను, ఉప సర్పంచ్ తుంగల శ్రీజలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు చిటికేసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు నర్సిన కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి మనోజ్ ,కోశాధికారి ఇమ్మడి జగదీశ్వర్, సహాయ కార్యదర్శి కలికోట మహేష్, వరప్రసాద్, చక్రధర్, సిరిపురం శ్రీనివాస్, తో పాటు పలువురు వైశ్యులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు కృత్రిమ అవయవాల పంపిణీ

- రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- ఉచిత కృత్రిమ కాళ్ళ పంపిణీ శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి
- ఆలయ ఫౌండేషన్, భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి సహకారంతో కృత్రిమ అవయవాల అందజేత శిబిరం ఏర్పాటు
- సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి సేవాభావాన్ని ప్రశంసించిన మంత్రి



**వరంగల్ సిటీ, డిసెంబర్27(ప్రజాజ్యోతి):** దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి కృత్రిమ అవయవాల పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ తెలిపారు. ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆధ్వర్యంలో భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి సహకారంతో వరంగల్ జిల్లా పరిధి కొత్తవాడ లోని పద్మశాలి వెలోరే ట్రస్ట్ ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన ఉచిత కృత్రిమ కాళ్ళ పంపిణీ శిబిరాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాళ్లు చేతులు లేని దివ్యాంగుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని, నిర్వాహకులు సీనియర్ ఐఏఎస్ నరహరి సేవలను మంత్రి ప్రశంసించారు. సొంత ఊరిలో ఆసుపత్రి నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని, విద్యా వికాసం కోసం, యువతి యువకులకు ఉపాధి కొరకు ఆలయ ఫౌండేషన్ వారు సేవలు అందిస్తున్నారని , ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ముంపుకు గురైన ప్రాంతాలలో నిత్యవసర సరుకులను అందించారని, గత 12 సంవత్సరాల కాలం నుండి ట్రస్టు ద్వారా ప్రజలకు సామాజిక సేవ కార్యక్రమాలు అందిస్తున్నారని అన్నారు. సేవే మార్గంగా ముందుకు పోతున్న క్రమంలో మహావీర్ సొసైటీ వారు భాగస్వాములు కావడం మరింత బలాన్ని ఇచ్చిందని తెలిపారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కలచి వేస్తాయని, వారికి ప్రభుత్వం ఆసుపత్రుల్లో కృత్రిమ అవయవాలు అందిస్తారని, అవి అధిక బరువుతో కూడుకొని ఉంటాయని, వాటిని వినియోగించుకోవడం దివ్యాంగులకు కొంత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుందని, ఈ ట్రస్ట్ ద్వారా అందించే పరికరాలు నాణ్యతతో పాటు తక్కువ బరువుతో దివ్యాంగులు వినియోగించుకునే విధంగా ఉపయుక్తంగా ఉన్నాయని అన్నారు. దివ్యాంగులైనప్పటికీ అసాధ్యాలను సుసాధ్యం చేసిన వ్యక్తులు ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ఉన్నారని అన్నారు. కరీంనగర్ స్థానికత్వం ఐనప్పటికీ సొంత గడ్డకు మంచి చేయాలన్న సంకల్పంతో ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న వారి సేవలు మరువ లేనివని దేశం గర్వించదగ్గ వ్యక్తుల్లో నరహరి ఒకరని, అట్టడుగు స్థాయి నుండి ఉన్నతంగా ఎదిగారని, మారు మూల తండాల్లో అనేక వైద్య శిబిరాలు నిర్వహించారని పేదల కోసం వందలాది రక్తదాన శిబిరాలు నిర్వహించారని, వేలాదిమంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలతో పాటు ట్రై సైకిల్ లు, వీల్ చైర్లు వినికిడి యంత్రాలను అందజేస్తున్నారని, అంతే కాకుండా పాఠశాలలు కళాశాలలు యూనివర్సిటీ లలో విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తున్నారని, మంత్రి కొనియాడారు. కృత్రిమ పరికరాలు అమర్చుకున్న దివ్యాంగులకు ఏమైనా సమస్యలు తలెత్తితే వారి సౌకర్యార్థం ప్రతి బుధవారం ఐదుగురు అవసరార్థులను హైదరాబాద్ లోని మహావీర్ సొసైటీ కి తీసుకువెళ్ళి చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ లో క్యాంప్ ఏర్పాటు చేసి కృత్రిమ పరికరాలు అందించడం ఆనందంగా ఉందని, నగరంలో రెండు రోజుల పాటు శిబిరం ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలుగకుండా శిబిరం నిర్వహించడం ముదావహం అని ఆలయ ఫౌండేషన్ ద్వారా విద్యా వైద్యంతో పాటు అనేక సేవా సామాజిక కార్యక్రమాలను చేయడం సంతోషంగా ఉందని ఒక ఐ ఏ ఎస్ అధికారి తన స్వంత రాష్ట్రంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఎంతటి పని ఒత్తిడి ఉన్నా ఇందుకోసం ప్రత్యేక టీం ను ఏర్పాటు చేసుకొని నిర్వహిస్తున్నందుకు మేయర్ కొనియాడారు. సీనియర్ ఐ ఏ ఎస్ నరహరి మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడానికి అన్ని విధాలుగా సహకరించిన మంత్రి, వరంగల్ జిల్లా అధికార యంత్రాంగం, కలెక్టర్, బల్దియా మేయర్, కమిషనర్ లకు ధన్యవాదాలు తెలిపిన ఆయన తన తండ్రి మరణం అనంతరం సాంప్రదాయం ప్రకారం కర్మ కార్యక్రమాలు నిర్వహించడం భోజనాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీ అని ఏ కార్యం చేయాలన్న డబ్బే ప్రధానం అని భావించిన క్రమంలో ఈ సంస్థను నడిపిస్తున్న తన మిత్రులు, కుటుంబసభ్యులు, మహావీర్ ట్రస్ట్ వారి సహకారంతో మొదటిసారి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మూడు ప్రాంతాల్లో కృత్రిమ అవయవాల క్యాంపును తన మిత్రుడి ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించడం జరిగిందని, అప్పుడు 400 మందికి మహావీర్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ సెక్రెటరీ సహకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి తెలంగాణ జిల్లాల్లో కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. కాళ్ళు అమర్చే క్రమంలో ముఖ్య ఘట్టం పరికరాల తయారు చేయడానికి సంస్థ బృందం మొత్తం ఇక్కడికి వచ్చిందని మూడు రోజుల పాటు ఇక్కడే ఉండి కొలతలు తీసుకొని తయారు చేసి ఆ పరికరాలను ఆ అవయవాలకు అమర్చి దగ్గరుండి వాటి పనితీరును పరిశీలిస్తారని, గతంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో క్యాంపులు ఏర్పాటు చేసినపుడు వరంగల్ ప్రాంతంలో కృత్రిమ అవయవ అవసరార్థులు ఎక్కువ సంఖ్యలో ఉంటారని తమ దృష్టికి రావడం వల్ల ఇక్కడ క్యాంప్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి 3- 4 సం.లకు ఒకసారి పరికరాలను మార్చాలని అన్నారు. ఈ శిబిరం ద్వారా సుమారు 150 మందికి కృత్రిమ అవయవాలకు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ అనంత శక్తుల సమ్మోహన కేంద్రాలు ఆలయాలు అని అలాంటి ఆలయాల ద్వారా ప్రశాంతత శక్తి వస్తుందని, ఈ ఫౌండేషన్ స్థాపకుల జీవితాలను మార్చడానికి దోహదం చేస్తాయని జన్మ తహ, ప్రమాదంలో అవయవాలను కోల్పోయినపుడు మానసిక ఒత్తిడి కలుగుతుందని ఇలాంటి యాంత్రీకరించిన పరికరాలు ఎక్కువ ధరకు లభించే క్రమంలో వాటిని ఏర్పాటు చేసుకోలేని తరుణంలో ఇలాంటి ఎన్ జీ ఓ ద్వారా మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అని ఇలాంటి కార్యక్రమాలు స్ఫూర్తి దాయకం గా నిలుస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అవసరార్థులకు మంత్రి మేయర్ కలెక్టర్ లు కృత్రిమ అవయవాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తోపాటు కార్పొరేటర్లు ఆడెపు స్వప్న బసవరాజు కుమారస్వామి, కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, ట్రస్టు సీఈఓ రమేష్ బాబు, భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి కార్యవర్గ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

- క్యూ లైన్ నిర్మాణంలో వేగం పెంచాలి
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరకు ముందస్తుమొక్కులు చెల్లించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, క్యూ లైన్ నిర్మాణాలలో వేగం పెంచాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర సంబంధిత అధికారులను సూచించారు. శనివారం తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల అభివృద్ధి పనులను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఆదివారం, సెలవు రోజులలో అధిక సంఖ్యలో భక్తులు ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చేఅవకాశం ఉందని,వారికి ఎలాంటి అసౌకర్యం ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చేయాలనిసంబంధిత అధికారులను ఆదేశించారు. మోడల్ క్యూలైన్ నిర్మాణాలు పరిశీలించి పనులలో వేగం పెంచాలని క్యూలైన్లలో ఉండే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేయాలని,ఆలయ ప్రాంగణం లోని భారీ రాతి స్తంభాలపై త్వరితగతిన బ్రాకెట్లను ఏర్పాటు చేయాలని,ఆలయ ఫ్లోరింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలని,సెంట్రల్ లైటింగ్ స్తంభాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మేడారం ఈఓ వీరస్వామి, ఆర్ అండ్ బి ఈఈ సురేష్, తహసిల్దార్ సురేష్ బాబు, సంబంధిత గుత్తేదారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ కు శీను బాబు సన్మానం

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన హసీనాబానొ అక్బర్ ఖాన్ మరియు ఉపసర్పంచ్ తుంగల శ్రీజ,సంతోష్ లను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శీను బాబు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు మరియు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి విరాళం

**రూ. 50,116 అందించిన పరిటాల నాగేశ్వరరావు, కవిత దంపతులు**

**ఖానాపూర్/డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలం



బుధరావుపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రామలింగయ్య పల్లెకు చెందిన పరిటాల నాగేశ్వరరావు, కవిత దంపతులు రూ. 50,116 విరాళం అందజేశారు. తమ కూతురు కుమారి లహరి హైదరాబాద్ (ఇన్ఫోసిస్ కంపెనీ) సాఫ్ట్వేర్ ఉద్యోగంలో పొందిన వేతనం నుంచి ఆలయ అభివృద్ధి కోసం సంకల్పించి విరాళం అందజేస్తున్నట్లు పరిటాల నాగేశ్వరరావు దంపతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, అర్చక స్వామి, ఆలయ కమిటీ బాధ్యతలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన గులాబీ శ్రేణులు



**రాయపర్తి డిసెంబర్ 27 ప్రజా జ్యోతిః** మహబూబాబాద్ జిల్లా పర్యటనకు బయలుదేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి మార్గమధ్యంలో శనివారం పాలకుర్తి నియోజకవర్గం వంగర వద్ద ఘన స్వాగతం పలికిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాయపర్తి మండలం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మరియు గులాబీ శ్రేణులు,

## బద్దం రంగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి డిసెంబర్ 27 ప్రజాజ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నధపల్లి గ్రామంలోమాజీ సర్పంచ్, గ్రామ పెద్దలు బద్దం రంగా రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శ్రీ రాజరాజేశ్వర ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, స్థానిక నాయకులు అయిన కందుకూరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు గ్రామ వార్డు మెంబర్ గా గెలచిన ఫోటోగ్రాఫర్ కు సన్మానం

**పాలకుర్తి డిసెంబర్ 27 / ప్రజా జ్యోతి /** స్థానిక ఎన్నికలలో మండలంలోని గూడూరు గ్రామ11వ వార్డ్ మెంబర్ గా గెలిచిన ఫోటోగ్రాఫర్ గుగ్గిళ్ల సురేష్ ను శనివారం మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో, యూనియన్ అధ్యక్షుడు రాపోలు రాము, కార్యదర్శి గజ్జి రాజు, చిలుముల్ల బాబు,మాజీ అధ్యక్షుడు,జీడి సంజయ్, సీనియర్ ఫోటోగ్రాఫర్ లు, బొమ్మగాని ప్రదీప్ కుమార్, వర్ధమాన శ్రీనివాస్, పన్నీరు సంతోష్, శ్రీకాంత్, కాకర్ల రమేష్, ఇల్లందుల అశోక్, చిదురాల మహేష్, పోగు శ్రీకాంత్, పెనుగొండ నాగేష్, గంపల నాగరాజు గుగ్గిల నాగరాజు, చిన్నపల్లి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కబడ్డీ గోల్డ్ మెడల్ షిప్ సాధించినభూక్య ధనుష్ ను సన్మానించిన

### మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి డిసెంబర్ 27 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పన్యానాయక్ తండా కు చెందిన భూక్య వసంత భాస్కర్ కుమారుడు భూక్య ధనుష్ అండర్ 20 స్టేట్ నేషనల్ కబడ్డీ గోల్డ్ మెడల్ చెంపియన్ షిప్ గెలిచి ఇంటర్నేషనల్ కబడ్డీ స్పోర్ట్స్ చంపియన్ ఇండోనేసియా 2026 లో జరుగుతున్న లీగ్ లో పాల్గొనే అవకాశం వచ్చిన



సందర్భంగ శనివారం హన్మకొండ లోనీ తన నివాసంలో భూక్య ధనుష్ ను శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపినరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో ధనుష్ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడిని పరామర్శించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్

### పరు పార్టీ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి డిసెంబర్ 27 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందినపోలీస్ యాకయ్య కుమారుడు ఐత నల్ల ప్రశాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, వారిని వరంగల్ వారి స్వగృహం వద్ద శనివారం పరామర్శించి శ్రీ రాజరాజేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన 3,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్



మండల పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, ఐత రవి, ఐత జంపి, గుండె రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలి

### - జీఓ 252 ను సవరించాలని కలెక్టర్‌కు టీఎస్‌జేయూ వినతి



**వరంగల్ సిటీ, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ ఎం.ఎస్. నెం.252 లోని లోపాలను వెంటనే సవరించి, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్‌జేయూ) నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ను యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుతమున్న జీఓ 252 నిబంధనల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటు చిన్న పత్రికలకు కూడా తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వార్తలు సేకరిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు వస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిబంధనలను సరళీకృతం చేయాలని కలెక్టర్ ను కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీఓ 252లోని లోపాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ అందేలా చూడటంతో పాటు, చిన్న పత్రికల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో టీఎస్‌జేయూ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు ఈద శ్రీనాథ్, మీడియా ఇంచార్జ్ అవినాష్, నాయకులు మోహన్ రావు, అశోక్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఫైర్ సేఫ్టీ పై అవగాహన కల్పించిన ఫైర్ ఆఫీసర్ శ్రీరాములు

**కొడకండ్ల, డిసెంబర్ 27 ( ప్రజాజ్యోతి ) :** కొడకండ్ల మండల కేంద్రంలో ఫైర్ సేఫ్టీ పై హోటల్ యజమానులకు, వ్యాపారస్తులకు, గృహ వినియోగదారులకు ఫైర్ ఆఫీసర్ సి.హెచ్. శ్రీరాములు శనివారం అవగాహన కల్పించారు. వ్యాపారస్తులు ఫైర్ సేఫ్టీ సిలిండర్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గ్యాస్ వినియోగించే పద్ధతులు, గ్యాస్ వాసన వచ్చిన, లీకైన తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివరించారు. క్రమం తప్పకుండా గ్యాస్ పైపును చెక్ చేసుకోవాలని, ఆరు నెలలకు ఒకసారి గ్యాస్ పైపును మార్చుకోవాలని, సిలిండర్ తీసుకున్నప్పుడు సీల్ తో పాటు వాచర్ సరిగా ఉందా లేదా చెక్ చేసుకోవాలని, రెగ్యులేటర్ ను మూడు నెలలకు ఒకసారి పరిశీలించుకోవాలని వ్యాపారస్తులకు ప్రజలకు సూచించారు. ప్రమాదవశాత్తు ఏదైనా గ్యాస్ ప్రమాదాలు జరిగినచో 8712699348 నెంబర్ కు కాల్ చేయవలెనని తెలిపారు.

# నిమోనియా వ్యాధితో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న అమృత కుటుంబాన్ని పరామర్శ

**సర్పంచ్ గారే సయేంద్ర బిక్షపతి**

**రాయపర్తి డిసెంబర్ 27 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ వాది ఐత అనిల్ కుమార్తె ఐత అమృత ఇటీవల న్యూమోనియా వ్యాధితో బాధపడుతూ వరంగల్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, వారిని రాయపర్తి వారి స్వగృహము లో పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పిన గారే సహేంద్ర బిక్షపతి. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాది ఐత సుధాకర్ సామాజిక



కార్యకర్త ఐత సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత సాధ్యం

**కేంద్ర ఖాది మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**

**వర్ధన్నపేట, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి :**
దైవచింతనతోనే మనిషికి ముక్తి లభించి మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని కేంద్ర ఖాది మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు.వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామం ఆకేరు ఒడ్డునగల శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలోకేంద్ర ఖాది మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం- సంగీత దంపతుల ఆధ్వర్యంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది.



స్వామియే శరణం అయ్యప్ప... శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామ స్మరణ, శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. స్వామివారి పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రఘునందన్ గురుస్వామి, కృపాకర్ రాజు గురు స్వామి వారి అయ్యప్ప భజన మండలి ఆధ్వర్యంలో ఈగ మల్లేశం కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామి వారి ప్రతిమకు పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భజన కీర్తనలు, ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అయ్యప్ప స్వామి జయ జయ నాదాల నడుమ ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.అనంతరం ఈగ మల్లేశం వారి తనయుడు స్వాములతో కలిసి పేటతుల్లి ఆడారు.ఈ సందర్భంగా ఈగ మల్లేశం గురు స్వాములు, పడిపూజ కార్యక్రమానికి సహకరించినస్వాములకుశాలువాకప్పి సన్మానించారు.అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి పడి పూజ మహోత్సవంలో పాల్గొన్న శ్రీను బాబు





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ కేంద్రంలో పిఏసిఎస్ మాజీ ఛైర్మెన్,చల్ల తిరుపతి రెడ్డి గృహంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యత, సదావేనలను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్ లను ఘనంగా సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఏటూర్ నాగారం డిసెంబర్ 27 ప్రజా జ్యోతి :**
ఏటూర్ నాగారం మండలంలోనీ రామన్న గూడెం సర్పంచ్ గద్దల నవీన్. సర్పంచ్ చల్పాక మహాలక్ష్మి చిన్నన్న. వార్డు సభ్యులు వంకాయల భూమయ్య లు గెలుపొందడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానం చేయడం జరిగింది. మండల కాంగ్రెస్ నాయకులు గెలిచిన వారికి నాయకులు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు రవాణా శాఖ రాష్ట్ర డైరెక్టర్ వసంత శ్రీనివాస్. ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పెద్ది రాజబాబు. వార్డు సభ్యులు ఉమాగాని రమేష్. యూత్ జిల్లా నాయకులు గౌస్. మండల నాయకులు సులేమాన్. జిల్లా నాయకులు కొండగోర్ల



పోచయ్య. నాయకులు గంపల శివకుమార్ పడిదల హనుమంతు.పాగా నాగరాజు. బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుదురుపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుల భూములపై కబ్జాకోరుల కన్ను

- **గొర్రెగుంట, ఏనుమాముల శివారు సర్వేనెంబర్ 156/బి/1, 195/హెచ్ 5, 30 గుంటల భూమి కాజేసేందుకు స్కెచ్**
- **రాజకీయ అండ దండలతో రెచ్చిపోతున్నారని బాధితుల ఆవేదన**
- **న్యాయం చేయాలని వేడుకోలు**

**వరంగల్ సిటీ, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):**లక్షల రూపాయలు



పెట్టుకొని నిర్మించుకున్న ఇల్లులను, కొనుక్కున్న భూములను రాత్రికి రాత్రి కూలగొట్టడంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం గొర్రెకుంట ఏనుమాముల శివారులోని సర్వేనెంబర్ 156/బి/1, 195/హెచ్ లో 5,30 గుంటల భూమి కాజేసేందుకు పక్కా స్కెచ్ తో రాజకీయ అండ దండలతో సుల్తానా రమేష్, తిరుపతి రెడ్డి, నల్ల మహాత్మ అనే ముగ్గురు గురువారం రాత్రి జెసిబి లను తీసుకువచ్చి ఆ భూమిలో ఉన్న గృహాలను కాంపౌండ్ వాల్ లను దౌర్జన్యంగా కూలగొట్టి తెల్లవారే సారికి రెడ్ టు మిక్స్ తో సలాకులతో నిర్మాణాలు చేపట్టి ఆక్రమించే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న 84 మంది ప్లాట్ల యజమానులు లబోదిబోమంటూ అక్కడికి వెళ్లి కబ్జా కోరులను అడ్డుకొని పోలీసులను ఆశ్రయించారు. భూమితో సంబంధంలేని సర్వే నెంబర్ తీసుకొచ్చి 15 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసుకునీ గ్రామపంచాయతీ ద్వారా అన్ని పర్మిషన్లు తీసుకొని కరెంటు, ఇంటి నెంబర్ తో ఉంటున్న ఇల్లులను దౌర్జన్యంగా కూలగొట్టారని, కాంపౌండ్ వాళ్లను జెసిబి లతో గుండాలను తీసుకొచ్చి కూలగొట్టారని బాధితులు ఆరోపించారు. న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించగా ఏనుమాముల, గీసుకొండ పోలీసులు తమ పరిధి కాదని అంటున్నారని తమకు న్యాయం చేయాలని లేని పక్షంలో తమకు ఆత్మహత్యల శరణ్యం అవుతాయని సిపి ముందు తమ బాధను వెళ్ళబోసుకుంటామని బాధితులు పల్లం రాజు, నరిశెట్టి శ్రీనివాస్ బండి చందర్, యాకయ్య, రామ, లక్ష్మణమూర్తి, జి సుజాత, విజయ శ్రీ, దొంగరి రమేష్ రమాదేవి, అజ్మీర రఘు, రవీందర్, మామిడి శ్యాంసుందర్లు తమ ఆవేదన వెళ్లగక్కారు. కబ్జాకోరుల నుండి తమ భూమిని కాపాడాలని కోరుకుంటున్నారు.

# కరీంనగర్ ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ సర్పంచులకు ఘన సన్మానం

**వీరనారాయణపురం సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావుకు సన్మానం**

**ఎల్కతుర్తి డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండలం వీరనారాయణపురం సర్పంచ్ పుల్లూరు శ్రీధర్ రావుకుకరీంనగర్ ఇందిరా భవన్‌లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన సర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఆయా నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల సర్పంచులను సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన సర్పంచు లందరినీ శాలువాలతో సత్కరించారు. ఈ సందరరేగా ఎల్కతుర్తి మండలం వీరనారాయపురం గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావును మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళా భవన నిర్మాణానికి స్థలం కేటాయించండి

**- విఆర్ కేపురం సర్పంచ్ రమ్యకు వినతిపత్రం అందించిన వివోఏలు**

**వెంకటాపురం,డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలో మహిళా భవన నిర్మాణం కొరకు 200 చదరపు గజాల స్థలం కేటాయించాలని మహిళా సంఘాల సభ్యులు గ్రామ సంఘం తీర్మానం చేసుకొని శనివారం వి ఆర్ కె.పురం గ్రామపంచాయతీ సర్పంచ్ డి రమ్యకు వినతి పత్రం అందించారు.ఈ సందరరేగా సభ్యులు మాట్లాడుతూ..స్వయం సహాయక సంఘాలకు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో మహిళా భవన నిర్మాణ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపి నందున స్థలాన్ని కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివోఏలు దాసరి రేఖ,బండారి శ్రీలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి భోజ్య తండా గ్రామపంచాయతీ పాలకవర్గం అండ

**తరిగొప్పుల డిసెంబర్ 27 ప్రజాజ్యోతి :** భోజ్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని రూపుల్ల తండాకు చెందిన భూక్యా రెడ్డి (65) ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న భోజ్య తండా గ్రామ సర్పంచ్ లావుడియా సుగుణ భీమా నాయక్ గురువారం మ ృతుని నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందరరేగా సర్పంచ్ కుటుంబానికి మనోధైర్యం చెబుతూ రూ.5,000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఉప సర్పంచ్ మూడవత్ కొమరు వార్డు సభ్యులు రాజమణి జ్యోతి భూక్య శ్రీనివాస్, అనిల్ మౌనిక దివ్య సంతోష్ వార్డ్ సభ్యులు కలిసి మరో రూ.4,500 ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో భోజ్య తండా మాజీ సర్పంచ్ భూక్యా తిరుపతి నాయక్, జలబాయ్ తండా సర్పంచ్ సభవత్ అల్పత్తి నాయక్, మన్సింగ్ తండా సర్పంచ్ కత్తుల కొమురయ్య, భోజ్య తండా



గ్రామ నాయకులు భూక్యా జానూ నాయక్, ఫీల్డ్ ఆఫీసర్ రవి, అంబ, సాంబ, యాదగిరి, రమేష్, సిద్ధు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.మ ృతుడి కుటుంబానికి గ్రామ ప్రజలు అండగా నిలవడం అభినందనీయమని ఈ సందరరేగా పలువురు పేర్కొన్నారు.

# కట్ర్యాల మైనార్టీ కాలనీ ప్రజల సమస్యల పై క్షేత్రస్థాయి పరిశీలన చేసిన ఎమ్మెల్యే నాగరాజు

**పరిష్కరిస్తానని హామీ**

**వర్ధన్నపేట డిసెంబర్ 27, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, కట్ర్యాల గ్రామ మైనార్టీ కాలనీలో వరద ముంపు సమస్యతో పాటు నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.శనివారం గ్రామ నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందరరేగా కాలనీ వాసుల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే,స్థలం ఉన్న అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు, స్థలం లేని కుటుంబాలకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ఇందిరమ్మ అఇళు నిర్మించేందుకు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే మైనార్టీ కాలనీలోని ఇండ్ల మీదుగా 11 కేవీ విద్యుత్ లైన్ వెళ్లడం వల్ల ప్రజలు తరచుగా విద్యుత్ షాక్‌కు గురవుతున్నారని స్థానికులు తెలియజేయడంతో, వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి లైన్‌ను ఇండ్ల మీదుగా కాకుండా ప్రత్యామ్నాయ మార్గం ద్వారా పునరుద్ధరించాలని అధికారులను



ఆదేశించారు.ప్రజల భద్రత, నివాస సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఈ సందరరేగా తెలిపారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర పశు ఆరోగ్య సంరక్షణకు నట్టల నివారణ కార్యక్రమం

**పశు పెంపకం దారులు సద్వినియోగం చేసుకువాలి -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** పాడి పంటలతో పాటు పశు సంపద కూడా ముఖ్యమని గొర్రెలు, మేకల పెంపకం దారులు వారి జీవాలకు తప్పనిసరిగా నట్టల నివారణ ముందు తాగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గొర్రెల, మేకల పెంపకం ప్రధాన జీవనాధారంగా ఉన్న కుటుంబాలకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నట్టల నివారణ కార్యక్రమం పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు మాంస ఉత్పత్తి, ఉపాధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుందన్నారు. జిల్లాలో గొర్రెలు, మేకలు కలిపి మొత్తం 6,25160 ఉన్నాయని, ఇప్పటి వరకు 70 క్యాంపులను నిర్వహించి ఇప్పటి వరకు 1543 మంది రైతులకు చెందిన 198504 గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుని పంపిణి చేశామన్నారు.

గొర్రెలు, మేకలకు సకాలంలో డివార్మింగ్ మందులు తాపించడం వలన అవి ఆరోగ్యంగా ఉంటాయని వాటిని పెంచుకునే ప్రతీ ఒక్కరు ఈ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ

**మండల బి ఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు**



**చెన్నారావుపేట డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** చెన్నరావుపేట మండల కేంద్రానికి చెందిన పిట్టల కట్టమ్మ అనారోగ్య కారణంతో మ ృతి చెందగా స్థానిక పార్టీ నాయకత్వం ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి కంది క ృష? చైతన్య రెడ్డి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి వారి ఇంటికి విచ్చేసి మ ృతురాలి కుటుంబ సభ్యులకు చెన్నారావుపేట బీ ఆర్ ఎస్ నాయకులు 50 కేజీల బియ్యాన్ని సహాయంగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఎన్నికల ఇంచార్జ్ జున్నుతుల మహేందర్ రెడ్డి,9,10 వ వార్డు సభ్యులు గొడిశాల భవానీ మూడు రమేష్,మాజీ జెడ్పీ కో ఆప్షన్ %వీణ% రఫీ,మండల ఉపాధ్యక్షులు కుస్మా నరేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, శ్రీధర్ రెడ్డి,లక్క విజయ్ ,ములక సాంబయ్య,చింతకాయల నరేందర్, వసీం,కంప సారయ్య, కవి చారితదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమ దోసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం



**టేకుమట్ల డిసెంబర్ 27 ప్రజాజ్యోతి న్యూస్:** చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్న కార్మికుల కు రెండు నెలలుగా వంట చేస్తున్న బిల్లులు రాని పరిస్థితి సమస్యలను పరిష్కరించాలని భూపాలపల్లి జయశంకర్ జిల్లా సిపిఐ ఎంఎల్ కార్యదర్శి మారేపల్లి మల్లేష్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ డిమాండ్ చేశారు.టేకుమట్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రాథమిక స్కూల్, జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న పిల్లలకు వంటచేస్తున్నకార్మికులనుకలిసివారిసమస్యలను అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్న భోజన కార్మికులు రెండు నెలలుగా వంట చేస్తున్న వారికి బిల్లులు రాక వారి గౌరవ వేతనం రాక చాలా ఇబ్బందిపడుతున్నారుగౌరవ వేతనం 3000 ఇస్తున్నారు.తక్షణమే 15000 రూపాయలుఇవ్వాలని బిల్లులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.హైస్కూల్లో 130 మంది పిల్లలు ప్రాథమిక స్కూల్లో 50 మంది పిల్లలు చదువుతున్నారు. వారికిచ్చే మెస్ బిల్లు చాలా తక్కువ ఉంది వారానికి మూడు రోజులు కోడిగుడ్డు ఇస్తున్న ప్రభుత్వం పిల్లలకు ఇచ్చే మెస్ బిల్లు మాత్రం తక్కువ గా ఇస్తుంది.ఒక కోడి గుడ్డు ఏడు రూపాయలు ఉంటే పిల్లలకు ఇచ్చేది ఐదు రూపాయల 45 పైసలుఇస్తున్నారు.మెస్ బిల్లులను తక్షణమే పెంచాలి నిరుపేద పిల్లలకు అందాల్సినపౌష్టికాహారం అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తా ఉంది.కోడిగుడ్డు బందు చేయాలని ఆలోచన చేస్తున్న ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని రోజుకో కోడిగుడ్డు ఇవ్వాలని అన్నారు. నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి ప్రభుత్వం ఇచ్చేటువంటి రూపాయలు ఎటు సరిపోవడం లేదు మధ్యాహ్న భోజన కార్మికులు చాలా ఇబ్బంది పడుతూ అప్పులు చేస్తూ వంట చేస్తా ఉన్నారు పెరిగిన ధరలకు అనుగుణంగా పిల్లలకు మెస్ ఛార్జీలు పెంచి ఇవ్వాలి తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలను బిల్లులను విడుదల చేయాలని గ్యాస్ పొయ్యిలు లేక కట్టెల పొయ్యితో వంట చేస్తా ఉన్నారు గ్యాస్ పోయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# యూరియా బుకింగ్ యాప్ వినియోగంలో జిల్లా రైతులు ముందంజ

**అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్**



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులకు సులభంగా, పారదర్శకంగా, అవసరానికి అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతుందని అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్ అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షోలం , జిల్లా వ్యవసాయ అధికారి అంబిక సోని ఇతర వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జనగాం, లింగాలఘణపూర్ మండలాల్లోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను సందర్శించారు. యూరియా బుకింగ్ యాప్ ద్వారా జరుగుతున్న యూరియా విక్రయ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో యూరియా సంచులు సరిపడినంతగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే డీలర్లకు సూచనలు జారీ చేస్తూ, యాప్ ద్వారా బుకింగ్ ఐడి తో రైతు వచ్చిన వెంటనే ఎలాంటి ఆలస్యం చేయకుండా, తక్షణమే యూరియా విక్రయ ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. బుకింగ్ ఉన్నప్పటికీ విక్రయంలో ఆలస్యం చేయడం లేదా పెండింగ్‌లో ఉంచద్దని హెచ్చరించారు. రైతులు తాము సాగు చేస్తున్న పంటకు మాత్రమే, పంట దశను బట్టి అవసరమైన సమయంలోనే యూరియాను యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని రైతులకు విస్త ృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులందరూ యూరియా కొనుగోలుకు తప్పనిసరిగా యూరియా బుకింగ్ యాప్‌ను వినియోగించాలన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, అవసరానికి అనుగుణంగా సరిపడిన నిల్వలు అందుబాటులో ఉంటాయన్నారు. డిజిటల్ సాంకేతికత ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడంలో, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడంలో జిల్లా యంత్రాంగం క ృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలు చేస్తున్న ఈ యాప్ ద్వారా రైతులు తమకు సమీపంలోని ఏ అధికారిక ఎరువుల విక్రయ కేంద్రం నుండైనా యూరియాను సులభంగా బుక్ చేసుకునే సౌకర్యం కలిగిందన్నారు. జిల్లాలో ప్రస్తుతం తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు లోనుకాకుండా యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చన్నారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎరువుల డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పంట దశను బట్టి అవసరమైన సమయంలో మాత్రమే యూరియాను బుక్ చేసుకోవాలన్నారు. మొత్తం సీజన్ అవసరాన్ని ఒకేసారి బుక్ చేసుకోవడానికి తొందరపడవద్దన్నారు. రైతులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా గమనించదగ్గ విషయం ఏమిటంటే జనగాం జిల్లా రాష్ట్రంలోనే యూరియా బుకింగ్ యాప్ వినియోగంలో ముందంజలో ఉందన్నారు. కేవలం 5 రోజుల వ్యవధిలో (22 డిసెంబర్ 2025 నుంచి 26 డిసెంబర్ 2025 వరకు) జనగాం జిల్లాలో మొత్తం 50,377 యూరియా సంచులు యాప్ ద్వారా బుక్ చేయబడటం రైతుల విశ్వాసాన్ని, యాప్ విజయాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోందన్నారు. పీపిబి నంబర్ మరియు పంట వివరాలతో సులభంగా బుకింగ్, అందుబాటులో ఉన్న యూరియా కోటా స్పష్టంగా కనిపించడం, సమీపంలోని అధికారిక విక్రయ కేంద్రం ఎంపిక అవకాశం, ఎరువుల దుకాణాల వద్ద రద్దీ తగ్గింపు, అక్రమాలు, ద్వంద్వ విక్రయాలకు అడ్డుకట్ట, రైతుల సమయం మరియు ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు.

# ఇసుక క్వారీలలో కాంట్రాక్టర్ల ఆగడాలు అరికట్టాలి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు**



**వెంకటాపురం డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఇసుక క్వారీలలో కాంట్రాక్టర్ల ఆగడాలు అరికట్టాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు శనివారం మీడియా సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇసుక క్వారీలకు ఆన్లైన్ ద్వారా వచ్చే లారీలు నిలపడానికి సరైన డంపింగ్ యాడ్లు లేక రోడ్లమీదనే పార్కింగ్ చేస్తున్నారని,అలా చేయడం వలన వచ్చి పోయే వాహనాలు,ప్రయాణికులు,ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.మండలంలో గుంతల మయంగా మారిన ప్రధాన రహదారిని మరమ్మత్తులు చేసిన తర్వాతనే లారీలు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని,మేడారం మహా జాతరలోపు రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ధర్నాలు చేపడతామని తెలియజేశారు.

# కారోబార్ కంచ దూడయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

**అందజేసిన సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్**




**చెన్నారావుపేట డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి):** సర్పంచ్ మాట్లాడుతూ పాపయ్యపేట గ్రామంలో కంచ దుడయ్య 35 సంవత్సరాలుగా గ్రామ పంచాయితీ కారోబార్ గా పనిచేసి, గ్రామంలో అందరి తోటి ఎంతో స్నేహంగా ఉండే కంచ దూడయ్య కొన్ని రోజుల క్రిందట అనారోగ్యానికి గురై మరణించినారు. వారి కుటుంబానికి 20,000/- రూపాయలు అతని కుమారులు కంచ అనిల్ మరియు ప్రవీణ్ లకు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగాల సారంగం,,వార్డ్ మెంబర్ మరాటి కట్టయ్య,గుర్రం రవి, టేకుల స్వామి,మరపల హైమ వీరాస్వామి,బంది చిన్ని రమేష్, మెడి మాధవి సంతోష్ కార్యదర్శి రాజు,మాజీ ఎంపీటీసీ మొగిలి కేశవ రెడ్డి,భూక్యా రవీందర్,దేవ్ సింగ్,కుమారస్వామి, మొర్రి కట్టయ్య, చిట్టే శ్రీను మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది ఐలయ్య,శ్రీను,యాకయ్య, శ్యామ్లి తదితరులు పాల్గొన్నారు

# ఉచిత నట్టల మందులను సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ భూక్య ఉమామోహన్ నాయక్**

**చెన్నారావుపేట డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** ఉచిత నట్టల మందులను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్ అన్నారు..మాణిక్యం తండా గ్రామ పంచాయతీ పరిధిలో గొర్రెలు మేకలకు ఉచిత నట్టల మందులను గ్రామ సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్ పంపిణీ చేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య ఉమ మోహన్ నాయక్ మాట్లాడుతూ ఉచితంగా అందిస్తున్న నట్టల మందులను పశువుల కాపరులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..పశు వులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సలహా మేరకు మందులను వాడాలని రైతులను కోరారు.ఈ కార్య క్రమంలో డాక్టర్ మంజిలాల్ పంచాయతీ కార్యదర్శి రంజిత్ గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు నర్సు నాయక్ బోడ మోహన్ కీమా నాయక్ శ్రీను బాలు భాస్కర్ ఈర్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు..



# గొర్రెలు మేకలకు ఉచిత నట్టల మందులను పంపిణీ

**సర్పంచ్, మహబుబ్ సింగ్ రాథోడ్**

**చెన్నారావుపేట డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలంలోని చెరువు కొమ్ము తండా గ్రామంలో మేకలు గొర్రెలు పశువులకు ఉచిత నట్టల మందులను మండల పశు వైద్యాధికారి మంజిలాల్ ద్వారా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డాక్టర్లు అందిస్తున్న ఉచిత నట్టల మందలను ప్రతి పశువుల కాపరులు రైతులు సద్వినియోగం చేసుకుని తమ పశువులను ఆరోగ్యపరచుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో రషీద్ యాకూబ్ గోపాల మిత్ర రమేష్ పశువుల కాపరులు రవి, జయబాబు, రాజు ,ఈర్య ,శ్రీను, వస్రాం ,పాల్గొన్నారు.



# సకాలంలో నట్టల నివారణ మందులువేయించాలి

**సర్పంచ్ దార రంజిత్**

**చెన్నారావుపేట డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** ఉచిత నట్టల మందులను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ దార రంజిత్ అన్నారు..అమీనబాద్ గ్రామ పంచాయతీ పరిధిలో గొర్రెలు మేకలకు ఉచిత నట్టల మందులను గ్రామ సర్పంచ్ దార రంజిత్ పంపిణీ చేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ దార రంజిత్ మాట్లాడుతూ ఉచితంగా అందిస్తున్న నట్టల మందులను పశువుల కాపరులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..పశు వులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సలహా మేరకు మందులను వాడాలని రైతులను కోరారు.ఈకార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బండి హరీష్ వెటర్నరీ డాక్టర్ హరీష్ రెడ్డి అసిస్టెంట్ క ృష?వేణి మాజీ సర్పంచులు సిద్ధన మల్లేశం బండి బాలరాజు మల్లికార్జున గొర్రెల మేకల పెంపక దారుల సంఘ అధ్యక్షుడు కదారి బీరయ్య 10 వార్డ్ మెంబర్ మురహరి శంకర్ తదితరులు పాల్గొన్నారు..



# రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో నెంబర్ 252 లోపాలను సవరించాలి

## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ తప్పనిసరి ఇవ్వాలి-మండల ప్రెస్ క్లబ్ డిమాండ్



**ఎల్కతుర్తి డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కార్యవర్గ సభ్యులు హాజరై జర్నలిస్టుల సమస్యలపై చర్చించుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 252 లోని లోపాలను వెంటనే సవరించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న జీవో నెంబర్ 252 నిబంధనల వల్ల గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటు చిన్న పత్రికలకు కూడా తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వార్తలు సేకరిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు వస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిబంధనలను సరళీకృతం చేయాలని కోరుతూ అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టులకు అక్రిడేషన్ తో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందే విధంగా నాయకులు కానీ, సంస్థలు కానీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జీవో నెంబర్ 252 లోని లోపాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు ప్రతి ఒక్క జర్నలిస్టుకు చిన్నా పెద్ద తేడా లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ అందే విధంగా ప్రభుత్వం దృష్టి సాధించాలని ఈ సందర్భంగా కోరారు. లేనిపక్షంలో జర్నలిస్ట్ సంఘాలతో ఏకమై జర్నలిస్టులు అందరూ రోడ్లపైకి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిస్నీల్యాండ్ హై స్కూల్లో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు



**దామెర, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి):** దామెర మండలం ఓగులాపూర్ గ్రామంలోని డిస్నీల్యాండ్ హై స్కూల్లో శనివారం సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్నీల్యాండ్ విద్యాలయం దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం సుమారు 850 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతంలో విద్యా ప్రమాణాలను పెంపొందిస్తూ 25 ఏళ్లలో ఇంతటి స్థాయికి చేరుకోవడం వెనుక యాజమాన్యం చేసిన కృషి ప్రశంసార్హమని పేర్కొన్నారు. పాఠశాల వ్యవస్థాపకులు దయ్యాల మల్లయ్య మాట్లాడుతూ పాఠశాలపై నమ్మకం ఉంచి తమ పిల్లలను ఇక్కడ చేర్పించిన తల్లిదండ్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, డాక్టర్లు, లాయర్లు, పోలీసు అధికారులు తదితర వృత్తుల్లో స్థిరపడి సమాజానికి సేవలందిస్తున్నారని చెప్పారు. తమ పాఠశాల నుంచి ఏ ఒక్క విద్యార్థి కూడా సమాజానికి నష్టం చేసే దారిలో వెళ్లకపోవడం గర్వకారణమని అన్నారు. ఓగులాపూర్ గ్రామ సర్పంచ్ కేతుపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ%ా% రేపటి అధికారులు, శాస్త్రవేత్తలు, దేశాన్ని రక్షించే సైనికులు, రాజకీయ నాయకులు విద్యార్థులేనని పేర్కొంటూ, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదవాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి పాఠశాల 25 ఏళ్ల ప్రస్థానంలో సాధించిన విద్యా, సహపాఠ్య రంగాల విజయాలను నివేదిక రూపంలో వివరించారు. ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలకు సుమారు 6000 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు, రాజకీయ ప్రముఖులు, పూర్వ విద్యార్థులు హాజరై విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి ఆశీర్వదించారు. విద్యార్థుల పిరమిడ్లు, కరాటే విన్యాసాలు, నృత్యాలు, మహిళలపై జరుగుతున్న సామాజిక సమస్యలను ప్రతిబింబించిన నృత్య నాటికలు, పలు స్కిట్లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని 850 మంది విద్యార్థులు, 70 మంది ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేశారు. ఉత్సవాలలో పాఠశాల వ్యవస్థాపకులు బాలుగు లక్ష్మీనివాసం, చీఫ్ అడ్వైజర్ బాలుగు పవన్ డాక్టర్, కుటుంబ సభ్యులు విజయలక్ష్మి, భానుచందర్, బుద్ధదేవ్ సూరజ్, హరిత, రాజు, మౌనిక, ఈశ్వర్, కావ్య, మీనా, శ్రీలత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు. సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయడానికి ఎన్నో రోజుల పాటు శ్రమించిన డైరెక్టర్లు డి. రాకేష్ భాను, డి. దినేష్ చందర్‌లను విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.



# తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**జమ్మికుంట, డిసెంబరు27 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జమ్మికుంట యూనిట్ సర్వసభ్య సమావేశం జమ్మికుంట శాఖ అధ్యక్షుడు గరిగ చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు.. ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, గౌరవ అధ్యక్షుడు కట్ట నాగభూషణ చారి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట యూనిట్ గత రాష్ట్ర ప్రభుత్వము పెన్షనరీ బెనిఫిట్స్ ఏక మొత్తంగా పెన్షనర్స్ అందరికీ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నూతన పి ఆర్ సి ని జూలై 2023 నుండి అమలు చేస్తూ పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ లను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎన్నికల అధికారి చందుపట్ల జనార్ధన్ పరిశీలకులు కట్ట నాగభూషణ చారి ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షుడిగా శీలం మల్లేశం అధ్యక్షుడిగా గరిగ చంద్రయ్య ఉపాధ్యక్షులుగా చందుపట్ల చక్రపాణి జక్కు లక్ష్మయ్య సిహెచ్ సునీత దేవి ఎస్ సారభద్ర స్వామి ప్రధాన కార్యదర్శిగా బి ఉమాదేవి కోశాధికారిగా కే రామచంద్రం కార్యదర్శులుగా వేల్పు కొండ రామయ్య సిహెచ్ బాబయ్య బి రాజయ్య కాజా మొయినుద్దీన్ జిల్లా కౌన్సిలర్ గా కట్ట నాగభూషణ చారి మేక మల్ల సుధాకర్ మారేపల్లి మొగిలయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.

# అంగన్వాడి టీచర్లను ఇబ్బందులు పెడుతున్న అధికారులు

### తుడుందెబ ములుగు డివిజన్ అధ్యక్షులు పోదేం శోభన్



**ఏటూర్ నాగారం డిసెంబర్ 27 ప్రజా జ్యోతి ః**ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో స్థానికంగా బి ఎల్ ఓ లు లేక ఇబ్బందులు ప్రజలు పడుతున్నారు మండలం లోని కొంతమాంది ప్రభుత్వ అధికారులు అంగన్వాడీ టీచర్లకు బి ఎల్ ఓ గా ఇచ్చి వారిని డ్యూటీ లో ఇబందులు చేస్తున్నారని ములుగు డివిజన్ తుడుందెబ్బ అధ్యక్షులు పోదేం శోభన్ అన్నారు. ఆయన శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూఎంతో మంది నిరుద్యోగులు మండలంలో ఉన్నారు. వారికీ ఈ బి ఎల్ ఓ గా ఇస్తే కొంత నిరుద్యోగ సమస్యను కూడా తీర్చివారు అవుతారని వారు అన్నారు. ములుగు డివిజన్ లో అన్ని మండలల్లో అంగన్వాడీ వర్కర్లు లేక ఆయలు లేక కొని అంగన్వాడి కేంద్రలు మూతపడి ఉన్నాయి. మంగపేట మండలం లో కూడా ఇదే పరిస్థితి ఉందాని వారు అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు బి ఎల్ ఓ లుగా ఇచ్చి అంగన్వాడీ టీచర్లకు ఒత్తిడి తగించి నూతనంగా అంగన్వాడీ వర్కర్లను ఆయాలను ఏర్పాటు చేయాలనీ తుడుందెబ్బ ములుగు డివిజన్ అధ్యక్షులు పోదేం శోభన్ అన్నారు.

# నూతన సర్పంచులకు సన్మానం

### మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), డిసెంబర్ 27:** పెద్దపల్లి నియోజకవర్గం జూలపల్లి మండలంలోని నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచులను మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్‌రెడ్డి సన్మానించారు. జూలపల్లి మండల కేంద్రానికి చెందిన పాఠకుల అనూష (జూలపల్లి) ,తొగరు శ్రీనివాస్ (పెద్దాపూర్) ఇటీవల గ్రామ సర్పంచులుగా బాధ్యతలు స్వీకరించగా, ఆయన ఆహ్వానం మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి నూతన సర్పంచులను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి మద్దతుతో అభ్యర్థులను గెలిపించిన గ్రామ ప్రజలకు, నాయకులకు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేయాలని సర్పంచులు, పాలకవర్గ సభ్యులకు సూచించారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, పటాకుల అనిల్, అంకూస్, శ్రీనివాస్‌లతో పాటు భారత రాష్ట్ర సమితి నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పేరును ప్రపంచ స్థాయిలో నిలిపిన ఘనత కొండూరిదే

### పుట్ట మధూకర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** ఇరవై సంవత్సరాల పాటు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్‌గా సేవలు అందించి కరీంనగర్ పేరును ప్రపంచస్థాయిలో తీసుకెళ్లిన ఘనత కొండూరి రవీందర్‌రావుకే దక్కుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కరీంనగర్ నగరంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించిన కొండూరి రవీందర్‌రావు వీడ్కోలు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. డీసీసీబీ చైర్మన్‌గా రవీందర్‌రావు పార్టీలకు అతీతంగా సంఘాలను ముందుకు తీసుకెళ్లారని పుట్ట మధూకర్ ప్రశంసించారు. ఆయన మొదటి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి వీడ్కోలు సభ వరకు తాను రాజకీయాల్లోనే కొనసాగుతున్నానని, ఈ ప్రయాణంలో రవీందర్‌రావుతో కలిసి పనిచేసే అవకాశం రావడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. సహకార సంఘాలను బలోపేతం చేయడంలో కొండూరి రవీందర్‌రావు చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వం సహకార సంఘాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని ఆయన కోరారు.